ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ.07.04.2025 సమయం. 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ఉత్తమ మానవవనరులకు తెలంగాణను చిరునామాగా తీర్చిదిద్దే సంకల్పంతోనే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేసినట్లు ఐటీ , పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు.

2. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన గోదావరి బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణ ప్రభుత్వం లేవనెత్తిన అభ్యంతరాలపై చర్చించడానికి గోదావరి నదీ యాజమాన్య బోర్డు ఈరోజు హైదరాబాద్ లో సమావేశం అవుతుంది.

3. వివిధ నియోజక వర్గాల నుంచి ఇటీవల రాష్ట్ర శాసనమండలికి ఎన్నికయిన పలువురు ఈరోజు మండలి సభ్యులుగా ఈరోజు ప్రమాణ స్వీకారం చేశారు.

4. భద్రాచలంలో శ్రీ సీతారామ చంద్రస్వామి పట్టాభిషేక మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు.

**IT INDUSTRIES SRIDHAR BABU**

పరిశ్రమల అవసరాలకు వీలుగా అన్ని రంగాల్లో రాష్ట్ర యువతను ఉత్తమ నైపుణ్యాలున్న మానవ వనరుగా తీర్చి దిద్దుతామని రాష్ట్ర ఐటీ , పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా ( ESCI) లో

ఏర్పాటయిన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీ ప్రాంగణాన్ని మంత్రి ఈ ఉదయం సందర్శించారు. ఉత్తమ మానవవనరులకు రాష్ట్రాన్ని చిరునామాగా చేసే సంకల్పంతోనే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేసినట్లు ఈ సందర్భంగా చెప్పారు. మార్కెట్ అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలు , శిక్షణ అందిస్తే మరింత మెరుగ్గా తయారవుతారన్నారు. పరిశ్రమలతో నిరంతరం చర్చిస్తూ, ఇందుకు అవసరం అయిన కోర్సుల రూపకల్పనలో వాటిని భాగస్వామ్యం చేయాలని అధికారులకు సూచించారు. గ్రామీణ ప్రాంతాల అభ్యర్థులకు సాఫ్ట్ స్కిల్స్ లో ప్రత్యేక శిక్షణ ఇవ్వాలన్నారు. పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ , పలువురు ఉన్నతాధికారులు , విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ సుబ్బారావు హాజరయ్యారు.

---MSL

**GODAVARI BOARD MEETING**

గోదావరి నదీ యాజమాన్య బోర్డు చైర్మన్ ఏకే ప్రధాన్ అధ్యక్షతన హైదరాబాద్‌లోని జలసౌధలో ఈ రోజు బోర్డు సమావేశం జరుగుతుంది. ఈ సమా వేశంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన గోదావరి-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు విషయమై తెలంగాణ లేవనెత్తిన అభ్యంతరాలపై నా..... ప్రత్యేకించి బొల్లాపల్లి రిజర్వాయర్‌కు కృష్ణా వరద జలాల తరలింపుపై చర్చ జరిగే అవకాశం ఉంది. గోదావరి నది పరిధిలోని మొత్తం 16 ప్రాజెక్టుల నిర్వహణ బాధ్యతను జీఆర్ఎంబీకి అప్పగించాలని 2021 జూలై 15న కేంద్రం జారీచేసిన గెజిట్ నోటిఫికేషన్‌మీద బోర్డు సమావేశంలో చర్చ జరిగే అవకాశం ఉంది. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా , ఈఎన్‌సీ (జనరల్) జి.అనిల్‌కుమార్ , ఆంధ్రప్రదేశ్ నుంచి జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ , ఈఎన్‌సీ ఎం.వెంకటేశ్వర రావు తమ రాష్ట్రాల వాదనలు వినిపించనున్నారు.

DESK

**REVISED -మండలి సభ్యులు:**

వివిధ నియోజక వర్గాల నుంచి రాష్ట్ర శాసనమండలికి ఇటీవల ఎన్నికయిన పలువురు నాయకులు మండలి సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తన ఛాంబర్ లో వారి చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రమాణా స్వీకారం చేసిన వారిలో కాంగ్రెసు, BJP, CPI సభ్యులున్నారు. కరీంనగర్-మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్ ఉపాధ్యాయ నియోజక వర్గం నుంచి గెలిచిన BJP నాయకుడు మల్క కొమురయ్య, అదే పట్టభద్రుల స్థానం నుంచి గెలిచిన మరో BJP నాయకుడు అంజిరెడ్డి చేత మండలి ఛైర్మన్ ప్రమాణ స్వీకారం చేయించారు. నల్గొండ-వరంగల్-ఖమ్మం ఉపాధ్యాయ నియోజక వర్గం నుంచి గెలిచిన శ్రీపాల్ రెడ్డి కూడా ఈ ఉదయం ప్రమాణ స్వీకారం చేశారు. ఇక శాసనసభ స్థానాల నుంచి శాసనమండలికి ఇటీవల ఎన్నికయిన కాంగ్రెసు సభ్యులు విజయశాంతి , అద్దంకి దయాకర్, శంకర్ నాయక్ , CPI సభ్యులు నెల్లికంటి సత్యం ఈరోజు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి , రాష్ట్ర శాసన సభ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు , మంత్రులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి , ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు Dr K లక్ష్మణ్, డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ , ప్రభుత్వ విప్ పట్నం మహేందర్ రెడ్డి , పలువురు శాసన సభ్యులు, అధికారులు హాజరయ్యారు.

------------MSL

**MALLU BHATTI VIKRAMARKA**

విద్యార్థులు నిర్దేశించుకున్న లక్ష్యం సాధించే దిశగా ముందుకు వెళ్లాలని, ఈ ప్రయత్నంలో ప్రభుత్వం అండగా ఉంటుందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మం జిల్లా వైరాలోని తెలంగాణ బాలికల గురుకుల పాఠశాలను నిన్న రాత్రి ఆయన వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి విద్యార్థినులతో మాట్లాడి వారు వారి విద్యా లక్ష్యాల గురించి అడిగి తెలుసు కున్నారు. ప్రభుత్వం ఎంతో వ్యయంతో శిక్షణతో పాటు అత్యున్నత ప్రభుత్వ విద్యాసంస్థలను నడుపుతోందని , వాటిని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థినులను కోరారు.

PTC KMM

**డీకే అరుణ**

వక్ఫ్ సవరణ బిల్లు 2025 పార్లమెంట్లో ఆమోదం పొందిన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీల్లో లేని పోని అపోహలు సృష్టించేందుకు ప్రయత్నిస్తోందని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్ నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ ఆరోపించారు. మహబూబ్ నగర్ లో పార్టీ కార్యాలయంలో అరుణ మీడియాతో మాట్లాడుతూ... వక్ఫ్ సవరణ బిల్లు పార్లమెంట్లో ఆమోదం పొందడం వల్ల ముస్లింలకు ఎలాంటి నష్టం ఉండదని చెబుతూ....

**BYTE-ARUNA**

**(STRINGER-MBNGR)**

**SANNA BIYYAM**

రాష్ట్రంలో గడిచిన ఆరు రోజుల్లో 1 కోటి 27 లక్షల మంది లబ్ధిదారులు సన్నబియ్యం పంపిణి చేసినట్లు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ తెలిపింది. గోదాముల నుంచి రేషన్ షాపులకు బియ్యం రవాణా దాదాపుగా పూర్తయిందని ఈనెల 15వ తేదీ నాటికి అందరికీ సన్న బియ్యం అందుతాయని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ ప్రసాద్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 90 లక్షలకు పైగా రేషన్ కార్డులుండగా.. ఇప్పటి వరకు ఏప్రిల్ కోటా కింద 42 లక్షల రేషన్ కార్డులపై పేదలు బియ్యం తీసుకున్నారని ఆయన వివరించారు. ప్రతి నెలా లబ్ధిదారులు సగటున 16 లక్షల క్వింటాళ్ల బియ్యం రేషన్ షాపుల నుంచి తీసుకుంటుండగా... ఈ నెలలో ఆరు రోజుల వ్యవధిలోనే 8.75 లక్షల క్వింటాళ్ల బియ్యాన్ని వినియోగదారుల కు అందించినట్లు ప్రసాద్ తెలిపారు

DESK

**ఫారెస్ట్ ల్యాండ్స్**

హన్మకొండ జిల్లాలో తమ భూములు అటవీ శాఖ ఆధీనంలో ఉన్నాయని రైతులు చేసన ఆరోపణలపై రెవెన్యూ , అటవీ శాఖ అధికారులు ఉమ్మడి సర్వే నిర్వహించారు. జిల్లాలోని ధర్మసాగర్ మండలంలోని ముప్పారం, దేవనూరు, ఇనుపరాతి గుట్టల వద్ద అధికారులు సర్వే

నిర్వహించి 23 మంది రైతుల భూములు గుర్తించారు. వీటిని తిరిగి వారికే ఇవ్వనున్నట్లు అధికారులు తెలిపారు. అభ్యంతరం లేని భూముల్లో రిజర్వ్ ఫారెస్ట్ ఏర్పాటు చేయడం కోసం చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని ఆర్డీవో రాథోడ్ రమేష్ పేర్కొన్నారు.

పిటిసి, వరంగల్

**శ్రీ సీతారామచంద్రస్వామి పట్టాభిషేకం**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని భద్రాచలంలో శ్రీ సీతారామచంద్రస్వామి పట్టాభిషేక మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. వేద పండితులు శాస్త్రోక్తంగా పట్టాభిషేక మహోత్సవాన్ని నిర్వహించారు. శ్రీరాముని పట్టాభిషేక మహోత్సవాన్ని వేలాది మంది భక్తులు కనులారా వీక్షించారు. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మిథిలా స్టేడియానికి చేరుకొని స్వామి వారికి ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు సమర్పించారు.

**PTC BDD KTDM**

**NREG:**

ఉపాధి హామి పనులను తిరిగి ప్రారంభించాలని ఆసిఫాబాద్ మున్సిపాలిటి ఉపాధి హామీ కూలీల సంఘం అధ్యక్షురాలు అరిగెల పద్మ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. 19 సంవత్సరాలుగా తాము పని చేస్తున్న మున్సిపాలిటి పునర్విభజన కారణంగా జాబ్ కార్డులు రద్దు చేశారని ఆమె ఆకాణవాణితో తెలిపారు.

**సౌండ్ బైట్ ... అరిగెల పద్మ**

**పిటిసి, ఆసిఫాబాద్**

**UNIVERSITY JOBS**

రాష్ట్రంలో ఉన్నత విద్యాశాఖ పరిధిలోని 12 విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న సహాయ ఆచార్య పోస్టుల భర్తీకి ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఆ ఉద్యోగాలను డైరెక్ట్ రిక్రూట్‌మెంట్

చేసుకునేందుకు కొత్త మార్గదర్శకాలను రూపొందిస్తూ   ఉత్తర్వులు   జారీ   చేసింది.  గతంలో ఉన్న నిబంధనల స్థానంలో కొత్తగా మూడు దశల్లో నియామక ప్రక్రియను పూర్తి చేస్తారు.
DESK

VML RADHOTSAVM
వేములవాడ రాజరాజేశ్వర స్వామివారి ఆలయంలో సీతారాములు రథోత్సవం నిన్న సాయంత్రం వైభో వోపేతంగా జరిగింది. ఉత్సవమూర్తులకు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అర్చకులు ఆలయంలో పల్లకీ సేవ నిర్వహించారు. ప్రభత్వ విప్   ఆది శ్రీనివాస్, ఆలయ ఈవో వినోద్ రెడ్డి  పల్లకీ మోసి స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు.
PTC -రాజన్న సిరిసిల్ల జిల్లా

**కంటి వైద్య శిబిరం**

ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా   ,  తంగళ్లపల్లి మండలం , బసవపూర్ గ్రామంలో ఈరోజు కంటి వైద్య శిబిరం నిర్వహించారు. కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఈ శిబిరాన్ని ప్రారంభిస్తూ... అంగన్వాడి కేంద్రాల్లో చదివే ప్రతి చిన్నారికి కంటి పరీక్షలు చేయించాలని సూచించారు.

పిటిసి, రాజన్న సిరిసిల్ల

**మెడికల్ క్యాంప్ – ఆసిఫాబాద్**

ఆసిఫాబాద్ జిల్లాలో అంగన్వాడీలో చదువుకుంటున్న 6 సంవత్సరాల లోపు పిల్లలకు ఈరోజు నుంచి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్యశాఖ అధికారి సీతారామ్ తెలిపారు. జిల్లాలోని కాగజ్ నగర్ మండలం , బట్టుపల్లిలోని అంగన్వాడీ కేంద్రంలో చిన్న పిల్లలకు ఈరోజు వైద్య పరీక్షలు నిర్వహించారు. తల్లిదండ్రులు తప్పని సరిగా తమ పిల్లలకు వైద్య పరీక్షలు చేయించాలని ఆయన కోరారు.
పిటిసి  ఆసిఫాబాద్